# సంక్షేమ పథకాలను వివరించండి

- విద్యార్థి, యువజన ఆత్మీయ సమ్మేళనాన్ని సక్సెస్ చేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

వేములవాడ, నవంబర్ 2: మున్సిపల్ పరిధిలోని ఇంటింటికీ తిరిగి గడిచిన తొమ్మిదిన్నర ఏండ్లల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లడగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. గురువారం పట్టణంలోని చల్మెడ నివాసంలో కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులతో ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుతో కలిసి సమావేశమై, మాట్లాడారు. ఈ నెల 6న నియోజకవర్గ స్థాయిలో చేపట్టనున్న విద్యార్థి, యువజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి పెద్దఎత్తున యువకులు హాజరయ్యే విధంగా ప్రణాళికాబద్ధంగా నడుచుకొని సభను విజయవంతం చేయాలన్నారు. పురపాలక సంఘం పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించి ఓటు అభ్యర్థించాలన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ వార్డులోనే ఉంటూ.. అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ మాట్లాడుతూ, బూత్‌స్థాయి కమిటీలు తప్పనిసరిగా ప్రతి ఓటరునూ కలిసి ఓటడుగాలని సూచించారు. అందరూ సమష్టిగా కృషి చేసినప్పుడే విజయం సిద్ధిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ కష్టపడి పని చేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేద్దామన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థం మాధవి, పార్టీ అధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

# బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- రాష్ట్ర నాయకుడు జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు
- పలు గ్రామాల్లో ప్రచారం



బోయినపల్లి: స్తంభంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోయినపల్లి, నవంబర్ 2: చొప్పదండి నియోజక వర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం స్తంభంపల్లి, రామన్నపేట గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ బీజేపీలకు ఓట్లు వేసేందుకు ఆసక్తి చూపడం లేదని చెప్పారు. మూడోసారి సీఎంగా కేసీఆర్ కావడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కొనుకటి లచ్చిరెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, రామన్నపేట సర్పంచ్ కన్నం మధు, ఎంపీటీసీ అక్కెనపల్లి ఉపేందర్, ఏఎంసీ డైరెక్టర్ కస్తూరి బాపురెడ్డి, గ్రామాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అక్కెనపల్లి కరుణాకర్, చింతలపల్లి వెంకట్‌రెడ్డి, కవంపల్లి రాములు, సంబ లక్ష్మీరాజం, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాసరెడ్డి, కొంకటి మధు, ఈడ్గు స్వామి, ఆరెపల్లి రాజు పాల్గొన్నారు.

# మా మొదటి ఓటు చల్మెడకే..

- స్పష్టం చేసిన మల్కపేట గ్రామ యువకులు
- చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లో 40మంది చేరిక

మల్కపేట గ్రామ యువకులతో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ



కోనరావుపేట, నవంబర్ 2: మల్కపేటలో నూతనంగా ఓటు హక్కు పొందిన 40మంది యువకులు తమ మొదటి ఓటు కారు గుర్తుకే వేస్తామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో గురువారం వారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో గూలాబీ గూటికి చేరుకున్నారు. గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకుడు ఇప్పపూల గణేశ్‌తోపాటు 40మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా, చల్మెడ వారికి కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మేమంతా సీఎం కేసీఆర్ వెంటే నడుస్తామని పార్టీలో చేరిన యువకులంతా స్పష్టం చేశారు. ఇక్కడ సర్పంచ్ ఆరె లత, ఉప సర్పంచ్ అంజయ్యగౌడ్, ఆరె మహేందర్, యువకులు కుంట బాలరాజు, ఎదురుగట్ల అజయ్, కుంట అజయ్, రాము, బాలకిషన్, మహేందర్, మహేశ్, గణేశ్, వెంకటేశ్, ప్రశాంత్, రాజు, శేఖర్, రాహుల్, శివ, మహేశ్, జలేంధర్, ఆదర్శ్, భరత్, నరేందర్, కిశోర్, రవితేజ, ఆది, కనకయ్య ఉన్నారు.

# సుంకె గెలుపు కోసం కృషి చేయాలి

కొడిమ్యాల, నవంబర్ 2: బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం అన్నారు. మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, లింగాగౌడ్, కొత్తూరి స్వామి, శేఖర్, బైరి వెంకటి, మొగిలిపాలెం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ
- వేములవాడ నియోజకవర్గంలో 2లక్షల18వేల212 మంది ఓటర్లు
- వివరాలు వెల్లడించిన ఎన్నికల అధికారి పులి మధుసూదన్



వివరాలు వెల్లడిస్తున్న అధికారి మధుసూదన్

వేములవాడ, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వేములవాడ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి మధుసూదన్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నిర్వహణ, ఓటర్ల వివరాలను గురువారం ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 3నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3గంటల లోగా అభ్యర్థులు నామినేషన్లను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణకు అనుమతిస్తామన్నారు. అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తామని, ఈ నెల 30న ఉదయం 7 నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 3న బద్దెనపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.

### నామినేషన్ల పరిశీలనకు హెల్ప్‌డెస్క్..

నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులకు సహాయ అధికారిగా ఉండేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఆవరణలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామని ఎన్నికల అధికారి మధుసూదన్ తెలిపారు. హెల్ప్ డెస్క్ వద్ద ఓటర్ లిస్టును కూడా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. నామినేషన్ దాఖలు చేసే క్రమంలో ఒక అభ్యర్థితోపాటు నలుగురుని మాత్రమే అనుమతిస్తామని, ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అభ్యర్థికి ఒక ప్రపోజర్, రిజిస్టర్ పార్టీ లేదా స్వతంత్ర అభ్యర్థి అయితే పది మంది ప్రపోజర్లు సంతకం చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. నామినేషన్ రుసుము రూ.10వేలు చెల్లించాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల కు రూ.5వేలు అని వెల్లడించారు. ఏదైనా పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ గడువు చివరి తేదీ నాటికి బీఫామ్ అందజేయాలని, నామినేషన్‌తోపాటు ఫామ్ 26 అఫిడవిట్ ద్వారా అభ్యర్థి నేరచరిత్ర, కేసులు, ఆస్తులు, అప్పులు, కుటుంబ వివరాలు తెలియజేయాలని తెలిపారు.

### 80ఏండ్ల పైబడిన వారు దరఖాస్తు చేసుకోవాలి

80 ఏండ్లు పైబడిన వారికి ఎన్నికల సంఘం ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నందున అందుబాటులోని బీఎల్‌వో ద్వారా ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దివ్యాంగులు, మంచంపై నుంచి లేవలేని వృద్ధుల కోసం ఇంటి వద్దనే ఓటు వేయడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇంటి దగ్గరే ఓటు కోసం వారు ముందస్తుగా ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. అలా దరఖాస్తు చేసుకున్న వారికి ఓటింగ్‌కు ఐదు రోజుల ముందే ఎన్నిక ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.

### 2,18,212 మంది ఓటర్లు

నియోజకవర్గంలో ఒక మున్సిపాలిటీ, ఎనిమిది మండలాలు, 120 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు చెప్పారు. మొత్తం 2లక్షల18వేల212 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో లక్షా4వేల 943 మంది పురుషులు, లక్షా13వేల156 మంది మహిళలు, 52మంది సర్వీస్ ఓటర్లు, 31మంది ట్రాన్స్‌జెండర్లు, పది మంది ఓవర్సీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో 152 లొకేషన్లలో మొత్తం 260పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 45పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించామని చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం 325 బ్యాలెట్ యూనిట్లు, 325 కంట్రోల్ యూనిట్లు, 364 వీవీ ప్యాట్లు అందుబాటులో ఉంచామని, 260మంది పోలింగ్ అధికారులు సుమారు 780 మంది సహాయ పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందితోపాటు 20మంది అధికారులను అదనంగా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. నియోజకవర్గాన్ని 22రూట్లుగా విభజించామని, 26మంది సెక్టోరియల్ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు.

### ప్రత్యేక గ్రీవెన్స్ కమిటీ

ఎన్నికల తనిఖీలో పట్టుపడిన నగదు పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక గ్రీవెన్స్ కమిటీ ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన సొమ్మును వీలైనంత త్వరగా తిరిగి ఇచ్చేందుకు జడ్పీసీఈవో నేతృత్వంలోని గ్రీవెన్స్ కమిటీ తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రలోభాలను అరికట్టడానికి మూడు ఫ్లయింగ్ స్పాట్లు, మూడు స్టాటిస్టిక్స్ సర్వైలెన్స్ బృందాలు, ఒక వీడియో సర్వేలను బృందం, ఒక అసిస్టెంట్ ఖర్చుల అబ్జర్వర్ బృం దం ఏర్పాటు చేశామని తెలిపారు. అభ్యర్థి రూ.40లక్షలకు మించకుండా ఖర్చు చేయాల్సి ఉంటుందని, ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు.